క్లుప్తంగా

బ్రహ్మోత్సవాల కరపత్రం ఆవిష్కరణ



కరపత్రం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి

నార్కట్‌పల్లి : చెర్వుగట్టు గ్రామంలోని శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెల 28 నుంచి ఫిబ్రవరి 2 తేదీ వరకు జరిగే వార్షిక బ్రహ్మోత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గురువారం ఆవిష్కరించారు. ఈఓ నవీన్‌కుమార్, ఆలయ ప్రధాన అర్చకుడు రామలింగేశ్వర శర్మ, సీనియర్ అసిస్టెంట్ ఇంద్రసేనారెడ్డి, సురేశ్‌శర్మ, నాగయ్య శర్మ, శ్రీకాంత్ శర్మలు పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిస్తే ఉన్నత శిఖరాలు అధిరోహించొచ్చు



లింగస్వామిని సన్మానిస్తున్న నాయకులు

చిట్యాల : చదువులో ప్రతిభ కనబరిచినట్లయితే ఉన్నత శిఖరాలను అధిరోహించడం సాధ్యమని ప్రముఖ కవి, రచయిత వేముల ఎల్లన్న, పుడమి సాహితి వేదిక అధ్యక్షుడు చిలుముల బాల్‌రెడ్డి అన్నారు. చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెం(ఒకటో వార్డు)కు చెందిన ఎంఎస్ఎఫ్ జాతీయ మాజీ అధ్యక్షుడు రుద్రవరం లింగస్వామి ఇటీవల ఉస్మానియా యూనివర్సిటీ ద్వారా ఎకనామిక్స్‌లో డాక్టరేట్ పొందాడు. సందర్భంగా గురువారం లింగస్వామికి నిర్వహించిన అభినందన సభలో వారు పాల్గొని మాట్లాడారు. అనంతరం లింగస్వామిని ఘనంగా సన్మానించారు. డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, చేకూరి గణేష్ మాదిగ, పాల కృష్ణ, చికిలంమెట్ల అశోక్, కందారి రమేష్‌రెడ్డి, రుద్రవరం పద్మ, రుద్రవరం బాబు, గంగాపురం లింగస్వామి, శ్రీకాంత్, రవీందర్ పాల్గొన్నారు.

సీపీఎం కార్యాలయానికి శంకుస్థాపన

చిట్యాల : మండలంలోని తాళ్ళవెల్లెంల గ్రామంలో ఐద్వా నాయకురాలు పామనగుళ్ళ జయమ్మ, సీపీఎం సీనియర్ నాయకుడు ఏర్పుల లింగయ్య స్మారకార్థం నిర్మించనున్న సీపీఎం కార్యాలయానికి గురువారం సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపెల్లి సీతారాములు శంకుస్థాపన చేశారు. సర్పంచ్ జనగాం రవీందర్‌గౌడ్, ఎంపీటీసీ వడ్డెపల్లి లక్ష్మయ్య, పజ్జూరి అజయ్‌కుమార్‌రెడ్డి, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, అర్రూరి శ్రీను, జిట్ట సరోజ, పామనగుళ్ళ అచ్చాలు, శీలా రాజయ్య, రుద్రారపు పెద్దులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం



క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎస్ఐ

మర్రిగూడ : క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని మర్రిగూడ ఎస్ఐ సైదాబాబు అన్నారు. గురువారం మండలంలోని దామెర భీమనపల్లిలో అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, నడిమింటి శ్రీను, వనమాల మహేష్, నక్క తిరుపతయ్య, నడిమింటి శ్రీనివాస్, చాంద్‌పాషా, వినోద్, జంగయ్య, రమేష్, నర్సింహ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



నగదు అందజేస్తున్న పిల్లి రామరాజు

రామగిరి(నల్లగొండ) : తిప్పర్తి మండలంలోని వెంకటాద్రిపాలెంకు చెందిన ముత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు. గురువారం బాధిత కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు పిల్లి రామరాజు పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బొంత సైదులు, యాదయ్య, నరేష్, వెంకన్న, ఇద్దయ్య, శేఖర్, వినయ్, ఎల్లయ్య, చంద్రయ్య, యాదగిరి, మైసయ్య, సైదులు,లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చేయూత

కట్టంగూర్ : మండలంలోని పరడ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు అల్పాహారం కోసం చిరుమర్తి చేయూత ఫౌండేషన్ ద్వారా వచ్చిన రూ.5వేలను గురువారం ఆ గ్రామ సర్పంచ్ పుట్ట సృజనవెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ ఎడ్ల పురుషోత్తంరెడ్డి ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుడిగె సత్తయ్య, శేఖర్‌రెడ్డి, శ్రీను, ఉపాధ్యాయులు ఉన్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

నల్లగొండ, నకిరేకల్, మునుగోడు నియోజకవర్గాల్లో గురువారం గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పలు సంస్థలు, పార్టీల కార్యాలయాల వద్ద జాతీయ జెండాలను ఆవిష్కరించారు. జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

–సాక్షి నెట్‌వర్క్



నల్లగొండలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో వేడుకల్లో పాల్గొన్న జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి తదితరులు



నకిరేకల్ : రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొన్న నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తదితరులు



తిప్పర్తిలో జెండా ఎగురవేస్తున్న జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి



జెండా ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి



వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శంకర్‌నాయక్



జెండా ఆవిష్కరిస్తున్న ఎస్పీ రెమారాజేశ్వరి



చిట్యాలలోని న్యూ లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో..



నల్లగొండలో జెండా ఆవిష్కరిస్తున్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి



చిట్యాలలో జాతీయ జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు



శాలిగౌరారం తహసీల్దార్ కార్యాలయం వద్ద..



నార్కట్‌పల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద..



కట్టంగూర్ తహసీల్దార్ కార్యాలయం వద్ద..



కేతేపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద..



మునుగోడు : తహసీల్దార్ కార్యాలయం వద్ద..



నల్లగొండలోని ఐఎంఎస్ స్కూల్‌లో..



మర్రిగూడ : పోలీస్‌స్టేషన్ ఆవరణలో..



చండూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద..



జాతీయ జెండా ఎగురవేస్తున్న నీలగిరి మున్సిపల్ కమిషనర్



తిప్పర్తి విద్యుత్ కార్యాలయంలో..



అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న కమాండెంట్ సాంబయ్య



జెండాకు వందనం చేస్తున్న జెడ్పీ సీఈఓ, చైర్మన్ తదితరులు



మునుగోడు : వేడుకల్లో పాల్గొన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



నల్లగొండ సాక్షి యూనిట్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న బీఎం

రైతు వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలి



చిట్యాలలో ట్రాక్టర్ల ర్యాలీని ప్రారంభిస్తున్న సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపెల్లి సీతారాములు



నకిరేకల్ : ర్యాలీలో పాల్గొన్న నేతలు



మునుగోడులో..

చిట్యాల : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపెల్లి సీతారాములు పిలుపునిచ్చారు. రైతు చట్టాలకు వ్యతిరేకంగా రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం చిట్యాలలో నిర్వహించిన ట్రాక్టర్ల ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు అప్పులపాలై బలవన్మరణాలకు పాల్పడుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జిట్ట నగేష్, ప్రజా సంఘాల నాయకులు అవిశెట్టి శంకరయ్య, పామనగుళ్ళ అచ్చాలు, జిట్ట సరోజ, ఐతరాజు నర్సింహ, అర్రూరి శ్రీను, నెలికంటి నర్సింహ, రుద్రారపు పెద్దులు, మెట్టు నర్సింహ, కత్తుల లింగస్వామి, పరమేష్ పాల్గొన్నారు.

రైతులకు పెన్షన్ అందించాలి

మునుగోడు : అరవై ఏళ్లు పైబడిన ప్రతి సన్న, చిన్నకారు రైతులతోపాటు వ్యవసాయ కూలీలకు నెలకు రూ. 5వేల పెన్షన్ అందించాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు నెల్లికంటి సత్యం, బండా శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు చట్టాలను రద్దు చేసి రైతులకు తగిన మద్దతు ధర అందించాలని డిమాండ్ చేస్తూ గురువారం రైతు సంఘాలు, సీపీఐ, సీపీఎం పార్టీల ఆధ్వర్యంలో మునుగోడులో ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామినాథన్ కమిటీ సిఫార్సుల మేరకు రైతులు తమ పంటలకు పెట్టిన పెట్టుబడికితోడు అదనంగా 50 శాతం కలిపి పంటకు మద్దతు ధర ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. గుర్జ రామచంద్రం, మందడి నర్సింహారెడ్డి, బొల్గూరి నర్సింహ, బండమీది యాదయ్య, మందుల పాండు, అచ్చగోని గాలయ్య, చాపల శ్రీను, లాలు, నాంపల్లి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : రైతు సంఘం ఆధ్వర్యంలో నకిరేకల్‌లో గురువారం ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించారు. రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కందాల ప్రమీల, మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్, బిచినేపల్లి ప్రకాష్‌రావు, యానాల కృష్ణారెడ్డి, ఇందిరా పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవడంలో జాప్యం ఎందుకో !

మునుగోడు : మండలంలోని కల్వకుంట్ల గ్రామంలో కాసారాజుకుంట చెరువు కట్టను ధ్వంసం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో అధికారులు తీవ్ర జాప్యం చేస్తున్నారు. కల్వకుంట్ల గ్రామానికి చెందిన ముగ్గురు రైతులు వారం రోజుల క్రితం జేసీబీతో కట్టను ధ్వంసం చేశారు. దీంతో చెరువు కింది భాగంలోని పలువురు రైతులు మరుసటి రోజే రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన తహసీల్దార్ పంచనామా చేసి తగిన చర్యలు తీసుకోవాలని ఆర్ఐని ఆదేశించారు. అంతేకాకుండా పోలీసు కేసు నమోదు చేస్తామని కట్టను ధ్వంసం చేసిన వారికి హెచ్చరికలు జారీ చేశారు. కానీ కట్టను ధ్వంసం చేసిన రైతులు మాత్రం మిగిలిన కట్టను కూడా ధ్వంసం చేసే ప్రయత్నాలు చేస్తున్నారు. అయినా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు.

అదేదారిలో మరి కొంతమంది రైతులు..

కల్వకుంట్ల గ్రామంలో దాదాపు 13కు పైగా కుంటలు, చెరువులు ఉన్నాయి. అందులో 10కిపైగా కుంటలను, చెరువులను రైతుల పట్టా భూముల్లో రైతుల అంగీకారంతో 30 ఏళ్ల క్రితం నిర్మించారు. ప్రస్తుతం ధ్వంసం చేసిన కుంట కూడా పట్టాదారుల భూమిలో ఉంది. దీంతో అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఇతర రైతులు కూడా తమ భూముల్లో చెరువులను ధ్వంసం చేసేందుకు సిద్ధమవుతున్నట్లు ఆ గ్రామ రైతులు చెబుతున్నారు. కుంటలను ధ్వంసం చేస్తే వర్షపు నీరు నిల్వ ఉండకుండా రైతుల పంట భూముల్లో పారే అవకాశం ఉంది. ఈ విషయమై సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

పానగల్ బైపాస్‌లో వాహనదారుల అవస్థలు

నల్లగొండ రూరల్ : అద్దంకి–నార్కట్‌పల్లి ప్రధాన రహదారిపై నల్లగొండ పట్టణంలోని పానగల్ బైపాస్‌లో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతుండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గురువారం రాత్రి నల్లగొండ పట్టణం నుంచి, మిర్యాలగూడ వైపు నుంచి హైదరాబాద్ వైపు వెళ్లే వాహనదారులను గంటల కొద్ది రోడ్డుపై నిలిపి వేయడంతో తీవ్ర ఇబ్బంది పడ్డారు. పానగల్ వైపు రోడ్డు దాటేందుకు యూటర్న్ లేకపోవడంతో బతుకమ్మ చెరువు వరకు వచ్చి యూటర్న్ తీసుకోవాల్సి వస్తోంది. హైదరాబాద్ నుంచి వచ్చేవారు, పానగల్ నుంచి నల్లగొండ పట్టణంలోకి వచ్చే వారు లెప్రసీ కాలనీ సమీపంలో నుంచి యూటర్న్ తీసుకోవాల్సి వస్తోంది. దీంతో వాహనదారులు అసహనానికి గురవుతున్నారు. ప్రధాన రహదారి కావడంతో నిమిషాల వ్యవధిలోనే కిలోమీటర్ పరిధిలో వాహనాలు రోడ్డుపై నిలిచిపోతున్నాయి.



పానగల్ బైపాస్ వద్ద రహదారిపై నిలిచిన వాహనాలు

ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా పర్వేజ్



నకిరేకల్ : నకిరేకల్ ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా కట్టంగూరు ఎంపీఓ మహ్మద్ అథర్ పర్వేజ్‌కు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా పరిషత్ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా కొనసాగుతున్న లక్ష్మారెడ్డి సెలవుపై వెళ్లారు.

'రాజ్యాంగాన్ని అమలు చేయడంలో బీఆర్ఎస్ విఫలం'

మునుగోడు : రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ రాజ్యాంగాన్ని అమలుచేయడంలో పూర్తిగా విఫలమైందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చెల్లమల్ల కృష్ణా రెడ్డి అన్నారు. గురువారం స్థానికంగా జెండా ఎగురవేసి అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు. గణతంత్ర వేడుకలను రాజ్‌భవన్‌లో నిర్వహించాల్సి ఉండగా, సీఎం కేసీఆర్ ప్రగతి భవన్‌లో చేయడం విచారకరమన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి తీరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కిష్టాపురం ఎంపీటీసీ భీమనపల్ల సైదులు, చెల్లమల్ల కృష్ణారెడ్డి యువసేన నియోజకవర్గ కన్వీనర్ సురిగి నర్సింహగౌడ్, పాల్వాయి చెన్నారెడ్డి, మారగోని అంజయ్య గౌడ్, మేకల మల్లయ్య, ముచ్చపోతుల నర్సింహ, ఆరేళ్ల సైదులు, నిమ్మల స్వామి, కాటం వెంకన్న, దినేష్, మాదగోని రాములు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్న బీఎస్పీ

నల్లగొండ : బహుజన సమాజ్ పార్టీ మాత్రమే రాజ్యాంగాన్ని పూర్తిస్థాయిలో అమలుపరచి బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి పాటుపడుతోందని పార్టీ జిల్లా అధ్యక్షుడు పూదరి సైదులు అన్నారు. బీఎస్పీ జిల్లా కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటి నుంచి ఏర్పడ్డ ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో రాజ్యాంగాన్ని అమలు పరచలేకపోయాయన్నారు.

వైభవంగా శివదీక్ష మహా పడిపూజా మహోత్సవం



పూజలు నిర్వహిస్తున్న భక్తులు

రామగిరి(నల్లగొండ) : పట్టణంలోని వినాయకనగర్‌లో శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జునస్వామి శివదీక్ష మహా పడిపూజ ద్వాదశ జ్యోతిర్లింగాల మహన్యాస రుద్రాభిషేక మహోత్సవం గురువారం శాస్త్రోక్తంగా అత్యంత వైభవంగా నిర్వహించారు. శివ దీక్ష స్వామి పైతర జీవన్‌రెడ్డి–స్వాతి దంపతులు, చెర్వుగట్టు గురుస్వామి నడింపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అర్చకులు బొడ్డుపల్లి రామకృష్ణ ఆచార్యులు వేదమంత్రాలతో శివుడికి రుద్రాభిషేకం చేశారు. గొల్లగూడ పెద్ద బండకు చెందిన గురుస్వామి సోమరబోయిన మల్లయ్య, అల్లి సుభాష్‌యాదవ్‌స్వామి, లెంకలపల్లి నరసహరిచారి తదితరులు పాల్గొన్నారు.

జోడో అభియాన్ యాత్ర ప్రారంభం



ప్రజలతో మాట్లాడుతున్న దైద రవీందర్

నకిరేకల్ : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నకిరేకల్‌లో హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్రను కాంగ్రెస్ పార్టీ నాయకుడు దైద రవీందర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మమేకమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డు కౌన్సిలర్లు గాజుల సుకన్యశ్రీనివాస్, దైద స్వప్న, నాయకులు గార్లపాటి రవీందర్‌రెడ్డి, కొండ శంకర్, ముద్దం విజయ్, యూసఫ్, అబ్దుల్, మాజీద్, యాదయ్య, రాజశేఖర్, మహేష్ తదితరులు ఉన్నారు.

పైరవీలతో బదిలీలు చేయడం తగదు

మిర్యాలగూడ అర్బన్ : ఒక వైపు పారదర్శకంగా బదిలీలు చేస్తామని పేర్కొంటూనే మరోవైపు పైరవీలు చేసిన వారిని కోరుకున్న స్థానాల్లో బదిలీలు చేస్తూ విద్యా శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేయడం తగదని బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు దశరథ నాయక్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. బదిలీల కోసం వేలాదిమంది ఉపాధ్యాయులు ఎదురు చూస్తున్నారని ఈ తరుణంలో అక్రమ బదిలీలు చేయడం ఎంత వరకూ సమంజసమని ప్రశ్నించారు. తక్షణమే అక్రమ బదిలీలలను రద్దు చేయాలని లేని పక్షంలో ఉపాధ్యాయ సంఘాలతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట నాయకులు మక్లనాయక్, శ్రీనునాయక్, లాలునాయక్, మోతీలాల్‌నాయక్, వెంకన్ననాయక్, సైదానాయక్, జామ్లానాయక్ తదితరులు ఉన్నారు.